గీతాజ్యోతి శ్లోక మాలిక (తెలుగు గీతలు)
17-24 శ్లోకాలు
కీ| శే| శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు గారు
వ్రాసిన "తెలుగు గీతలు" నుంచి
************************************************

మొతాదుకు మించనివన్ని మంచివే అవుతాయి.

6.17 (17)

యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు
యుక్త స్వప్నావబోధస్య యోగోభవతి దుఃఖహా||

తిండిలో నాటపాటల తీరులందు
నిద్రలో గర్మలందున నియతి గలిగి
మితము గమనింప నతనికి మేలు కలుగు
శోక ముడుగును ఆతడు సుఖము నొందు.

---

మనోనిగ్రహానికి మేలైన సాధన.

6.26 (18)

యతో యతో నిశ్చరతి మనశ్చంచల మస్థిరమ్
తత స్తతో నియమ్యైతత్ ఆత్మన్యేవ వశం నయేత్ ||

ప్రక్కదారులెన్నొ మనసు పట్టుచుండ
కళ్ళెములు లాగి దానిని గట్టవలెను
ఎన్ని మారులు చెదురునో అన్నిమార్లు
అదుపు జేసి తిరిగి చేర్చు మాత్మలోన.

---

సమతాభావానికి సరియైన నిర్వచనం.

6.32(19)

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున |
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ||

ఆత్మలందున గల తత్వ మంత యొకటి
యనుచు భావించి చరియుంచు నతనికి తన,
తదితరుల కష్టసుఖములు తగులవయ్యి
అతడు యోగపరాకాష్ఠ నందుకొనును.

---

బలహీనతలను బాగుచేస్తాడు-
బంగారు జీవితాన్నందిస్తాడు.

6.41 (20)
ప్రాప్య పుణ్యకృతాన్ లోకాన్ ఉషిత్వా శాశ్వతీ స్సమాః |
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో భిజాయతే ||

పెక్కు కాలము పరములో పెద్దగాను
సర్వసుఖములు బొందుచు స్వర్గమందు
పతనమైనట్టి యోగులు గతము వీడి
గొప్పవారల యిండ్లలో దప్పకుండ
శుచిగలట్టి గృహమ్ముల సూటిగాను
పుట్టుచుందురు పూజ్యులై తుట్టతుదకు.

---

మాయదారి ప్రకృతి ముడిని
మాధవుడొక్కడే విప్ప గలడు.

7.14 (21)
దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా|
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే ||

త్రిగుణములవల్ల నేర్పడు దివ్య మాయ
దాని భేధించ నేరికి తరము కాదు
ఎవరు నన్నాశ్రయింతురో యెల్లవేళ
వారె దాని దాటగలరు పార్ధవినుమ.

---

కావలసినవన్ని కోరుకో- తగినవన్నీ అందిస్తా!.

7.16 (22)
చతుర్విధా భజంతే మాం జనా స్సుకృతినోఽ ర్జున|
ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ! ||

ధర్మమార్గమున చరించు ధర్మవిదులు
నాల్గురీతులు గొలుతురు నన్నువారు
కష్టమందున జిజ్ఞాస తృష్ణతోడ

అర్ధమాసించి మరి జ్ఞానులైన వారు.
-----------------------------------------------------------

మరుజన్మలు లేకుండ చేయగలవాడు మాధవుడొక్కడే.

8.23 (23)

మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయ మశాశ్వతమ్ |
నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః ||

నన్ను జేరు మహాత్ములు నన్ను వదలి
తిరిగిరా రిహమునకును పరము వీడి
నిత్యమునుగాని యీ దుఃఖ నిలయమందు
జననమందురు వారు లీ జగతిలోన.
-----------------------------------------------------

పక్షపాత రహితుడు పరమాత్మ-
పాదదాసుల పాలిట పర్యంకము.

9.29 (24)

సమోహం సర్వ భూతేషు న మేద్వే ష్యో స్తి న ప్రియః |
యే భజంతి తు మాం భక్త్యా మయితే తేషు చాప్యహమ్ ||

సర్వభూతములకు నేను సముడనగుదు
బక్షపాతము లేకనే బరగుచుందు,
లేరు ప్రియులప్రియులు నాకు పేరు పేరు
నన్ను భజియుంచు వారిలో నేనుగలను
వారునాలోన తిరము నివాస ముంద్రు.
-----------------------------------------------------

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు.
30 వ సెప్టెంబర్ 2005.